**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## రైతుల ఉచ్చుకు చిక్కుకున్న చిరుత

**మదనపల్లె,ఏప్రిల్16:** అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం పొన్నేటిపాళ్యం గ్రామం సమీపంలోని అడవిలో ఓ చిరుత ఉచ్చులో చిక్కుకుంది. రైతులు తమ పంట పొలాలను అడవి జంతువుల నుంచి కాపాడుకోవడానికి ఏర్పాటు చేసిన ఉచ్చులో ఈ చిరుత చిక్కుకొని గంటల తరబడి నరకయాతన అనుభవించింది. బుధవారం ఉదయం పొలాలకు వచ్చిన రైతులు చిరుతను కనుక్కొని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున గుమికూడారు. రాత్రి నుంచి ఉచ్చులో చిక్కుకున్న చిరుతను బయటకు తీసేందుకు ఫారెస్ట్ ప్రయత్నాలు చేసారు. ఎఫ్ ఆర్ వో జయ ప్రసాద్ రావు, సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు, ఫారెస్ట్ ఆఫీసర్లు సుమిత, జయరాం, అడవిలోకి వదిలారు.


సంపుటి : 1 | సంచిక : 257 | గురువారం 17-04-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


# వర్సిటీ భూములపై సర్కార్‌కు
# చెంపదెబ్బ

కంచగచ్చబౌలి భూములపై సుప్రీం సీరియస్

సుప్రీం మార్గదర్శకాలు విస్మరించి చెట్ల నరికివేతపై ఆగ్రహం

ఆ భూముల్లోనే తాత్కాలిక జైలు నిర్మించి అధికారులను వేస్తాం

నాలుగు వారాల్లో పునరుద్ధరణ నివేదిక సమర్పించాలని ఆదేశం

స్టేటస్‌కో కొనసాగుతుందని వెల్లడి...విచారణ మే 15కు వాయిదా





**న్యూఢిల్లీ,ఏప్రిల్16:** కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలని అన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కో కొనసాగుతుందని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు.


మిగతా 2లో...


## దేశాన్ని లూటీ చేసిన
## నెహ్రూ కుటుంబం

దేశాన్ని అవినీతమయంగా చేశారు

కాంగ్రెస్ హయాంలోనే నేషనల్ హెరాల్డ్ కేసు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు



**న్యూఢిల్లీ,ఏప్రిల్16:** నెహ్రూ కుటుంబం దేశాన్ని లూటీ చేసిందని.. అంతేకానీ.. దేశానికి ఆ కుటుంబం ఏం చేయలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఆ క్రమంలో దేశాన్ని అవినీతిమయంగా మార్చిన విషయం మనం చూస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నేషనల్ హెరాల్డ్ కేసు వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోపాటు– ఆ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై మంత్రి జి.కిషన్ రెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలో బొగ్గు, హెలికాప్టర్, బోఫోర్స్ కుంభకోణాలు లాంటివి ఎన్నో జరిగాయన్నారు. ఆ క్రమంలో జరిగిన మరో పెద్ద కుంభకోణమే నేషనల్ హెరాల్డ్ అని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు నేషనల్ హెరాల్డ్ స్థాపిస్తే.. దానిని దొడ్డి దారిన సోనియా, రాహుల్ గాంధీలకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీకి తరలించారని విమర్శించారు. ఈ వ్యవహారంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడం సిగ్గు మాలిన చర్య అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. 2012లో నేషనల్ హెరాల్డ్ ఆస్తులపై దర్యాప్తు జరపాలంటూ సుబ్రమణ్య స్వామి పిటిషన్ వేశారన్నారు. అందులోభాగంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఆయన కేసు వేశారని తెలిపారు . అయినా.. కాంగ్రెస్ పార్టీ ఎందుకు ధర్నాలు చేస్తుందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వీరికి భయపడి కేసులు వెనక్కి తీసుకోవాలా? అని పార్టీని సూటిగా ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం దర్యాప్తు జరపాలని చెప్పిందని గుర్తు చేశారు. చేసిన తప్పులకు చెంపలు వేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఆయన సూచించారు.

## 15మందితో గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీ

### చైర్‌పర్సన్‌గా జయసుధ నియామకం



**హైదరాబాద్,ఏప్రిల్16:** తెలుగు సినిమా రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నిర్ణయం కూడా తీసుకుంది. ఈ క్రమంలో 15 మంది సభ్యులతో జ్యూరీ ఏర్పాటైంది. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ఈ నెల 21 నుంచి జ్యూరీ పరిశీలించనుంది. జయసుధ, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్‌లతో సమావేశమైన ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కోరారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డులను ఇస్తున్నట్టు గుర్తుచేసిన దిల్ రాజు.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డులకు ఇంతటి స్పందన రాలేదన్నారు.

## భారీగా పెరిగిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్16:** ప్రపంచవ్యాప్తంగా చోటు-చేసుకుం టున్న వాణిజ్య మార్పులు భారత మార్కెట్‌పై భారీ ప్రభా వాన్ని చూపిస్తున్నాయి. ఈ క్రమంలోనే దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం 24 క్యారెట్ల బంగారం ధరలు రూ.1,650 పెరిగి 10 గ్రాములకు రూ.98,100కు చేరాయి. ఇదే సమయంలో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర కూడా రూ.1,650 పెరిగి రూ.97,650 స్థాయికి చేరుకుంది. ఈ ధరలు ప్రస్తుతం ఆల్ -టైం గరిష్ట స్థాయికి చేరుకు న్నాయి. అమెరికా-చైనా వాణిజ్య సంబంధాల్లో పెరు గుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అనేక మంది కూడా సురక్షితమైన బంగారం పెట్టు-బడులపైన ఫోకస్ చేస్తున్నారు.

## గచ్చిబౌలి భూములపై వీడియో షేర్

### సీనియర్ అధికారి స్మితాకు పోలీసుల నోటీసులు



**హైదరాబాద్,ఏప్రిల్16:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్‌కి రాష్ట్ర పోలీసుల నుంచి నోటీసు అందింది. దీనికి కారణం స్మితా సబర్వాల్ సామాజిక మాధ్యమాల్లో కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల అడవి ధ్వంసానికి సంబంధించిన ఓ ఏఐ రూపొందించిన చిత్రం షేర్ చేయడమే. ఈ చిత్రం మార్చి 31న 'సోషల్ మీడియా హ్యాండిల్ నుంచి షేర్ చేయబడింది. ఇది మష్రూమ్ రాక్ వద్ద బుల్‌డోజర్లు, వాటిని చూస్తున్న నెమలి, జింక లాంటి జంతువులతో జిబ్లి స్టైల్‌లో రూపొందించబడినదిగా ఉంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని చిత్రంలో చూపించారు. ఈ విషయమై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ హబీబుల్లా ఖాన్ మాట్లాడుతూ.. భారతీయ నాగరిక సురక్షా సంహిత లోని సెక్షన్ 179 ప్రకారం స్మితా సబర్వాల్‌కు నోటీసు జారీ చేసినట్లు తెలిపారు.

## సుప్రీం తదుపరి సిజెగా
## జస్టిజ్ బిఆర్ గవాయ్

### సిఫారసు చేసిన కొలీజియం



**న్యూఢిల్లీ,ఏప్రిల్16:** భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ బీఆర్ గవాయ్ నియమితులయ్యారు. కొలీజియం సిఫారసుల మేరకు ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ పేరును ప్రతిపాదించారు. వచ్చే నెల 13న జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ కాలం ముగియనుండటంతో ఆయన స్థానంలో కొత్త ప్రధాన న్యాయమూర్తిని ప్రకటించారు. జస్టిస్ గవాయ్ మే 14న సీజేఐగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కాగా డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణస్వీకారం చేశారు. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. ఆయన 1960 నవంబర్ 24న అమ్రావతిలో జన్మించారు. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు.

## వక్ఫ్ రాజ్యాంగ బద్ధతపై
# సుప్రీం విచారణ

- స్టే ఇవ్వడానికి సుప్రీం ధర్మాసనం నిరాకరణ - విచారణ నేటికి వాయిదా వేసిన ధర్మాసనం




**న్యూఢిల్లీ,ఏప్రిల్16:** వక్ఫ్ సవరణ చట్టం–2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. వక్ఫ్ చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం నిరాకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురుసభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్టరూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకికమైన స్వభాన్ని కలిగిఉందని చెప్పింది. అలాగే కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. ఈ మేరకు నోటీసులు జారీచేసింది. వందల ఏళ్లనాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడినుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటుచేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ చట్టం జాతీయస్థాయి పరిణామాలను కలిగి ఉందని, ఈ పిటిషన్లను హైకోర్టుకు రిఫర్ చేయొద్దని మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. వక్ఫ్ బై యూజర్ అనేది ఎప్పటినుంచో అమల్లో ఉన్న పద్ధతి అని మరో న్యాయవాది హుజేఫా అహ్మదీ వెల్లడించారు. మరోపక్క.. ప్రభుత్వం ఏర్పాటు– చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్రం కోర్టుకు వెల్లడించింది. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఇటీవల మోదీ సర్కారు ఆమోదించిన వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల పై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో 10 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్, టీఎంసి ఎంపీ మహువా మొయిత్ర, ఎస్పీ ఎంపీ జియా ఉర్ రెహమాన్, అర్జేడి ఎంపీ మనోజ్ కుమార్ ఝ, ఆప్ ఎమ్మెల్యే అమనాతుల్లా ఖాన్, మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హాసన్, వైసీపీ, డిఎంకె, టీవికే అధినేత విజయ్, సిపిఐ సహా కొన్ని ముస్లిం సంఘాలు ఉన్నాయి. ఇక, పిటీషనర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. మరోవైపు వక్ఫ్ బోర్డు సవరణ చట్టంను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణకు ముందు తమ వాదనలు కూడా వినాలని పలు రాష్ట్రాలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషన్లు దాఖలు చేసిన రాష్ట్రాల్లో అస్సాం, రాజస్థాన్, ఛత్తీస్‌ఘఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. వీరంతా ఈ చట్టాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# పాఠశాల వంటగదిలో విష ప్రయోగం

## - 30 మంది విద్యార్థులకు తప్పిన ముప్పు - నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ వెల్లడి

**ఆదిలాబాద్,ఏప్రిల్16:** ఆదిలాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. ఇచ్చోడ మండలం ధర్మపురిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విష ప్రయోగం జరిగింది. విద్యార్థులు తాగే నీటి ట్యాంక్‌లో దుండగులు పురుగుల మందు కలిపారు. మధ్యాహ్న భోజన సామగ్రిపై కూడా పురుగుల మందులు చల్లారు. బుధవారం వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పాఠశాలకు వరుసగా మూడు రోజులు సెలవులు ఉండటంతో పాఠశాలలోని వంట గదికి సిబ్బంది తాళాలు వేసుకుని వెళ్లారు. సెలవుల అనంతరం పాఠశాలకు వచ్చిన సిబ్బంది వంట చేసేందుకు పాత్రలు కడిగే సమయంలో దుర్వాసన, నురగలు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పాఠశాల హెడ్ మాస్టర్, సిబ్బంది చుట్టుపక్కల చూడగా పురుగుల మందు డబ్బా కనిపించింది. అలాగే తాగు నీటి ట్యాంక్‌లోనూ పురుగుల మందు కలిపినట్లు-గా సిబ్బంది గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పాఠశాల సిబ్బంది.. విద్యార్థులను తాగునీటి కుళాయిల వైపు వెళ్లకుండా చూశారు. మధ్యాహ్న భోజనం వండలేదు. ఈ ఘటనపై ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.సరైన సమయానికి పాఠశాల సిబ్బంది గుర్తించి మధ్యాహ్న భోజనం వండకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ధర్మపురి పాఠశాలలో దాదాపు 30 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరంతా విష ప్రయోగం నుంచి బయటపడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కాగా, ఈ ఘటనపై పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు మండిపడుతున్నారు. అసలు స్కూల్ పిల్లలపై విష ప్రయోగం చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని.. చిన్న పిల్లలు ఏం పాపం చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చోడలోని ప్రభుత్వ పాఠశాల వంట గదిలోని నీటిలో పురుగుల మందు కలిపిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబ కలహాల కారణంగానే నిందితుడు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ మేరకు కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ మీడియాకు వెల్లడించారు. ఈ నెల 13, 14వ తేదీల్లో సెలవు కావడంతో ఇచ్చోడ మండలం ధర్మపురి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను మూసివేశారు. మంగళవారం ఉదయం పాఠశాలకు వచ్చి చూసేసరికి స్కూల్ వంటగదికి వేసిన తాళం పగలగొట్టి ఉండటాన్ని అక్కడి ఉపాధ్యాయురాలు, సిబ్బంది గమనించారు. వంటగదిలో ఉన్న ఒక బకెట్‌లో నీరు తెలుపు రంగులో ఉండటాన్ని వారు గమనించారు. అక్కడి పాత్రలను చూసి అనుమానం వచ్చిన టీచర్ ప్రతిభ.. వెంటనే గ్రామ సర్పంచి, స్థానిక పెద్దలకు సమాచారం ఇచ్చారు. వారు పాఠశాలకు వచ్చి పరిశీలించగా.. నీటిలో పురుగుల మందు కలిపినట్లు గుర్తించారు. ఉపాధ్యాయురాలు ప్రతిభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇచ్చోడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, ఇచ్చోడ సీఐ భీమేశ్ పాఠశాలను పరిశీలించి వివరాలు సేకరించారు. ధర్మపురికి చెందిన వ్యక్తిపై అనుమానంతో ఆ దిశగా దర్యాప్తు చేశారు. ధర్మపురి గ్రామానికి చెందిన సోయం కిస్టును పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. తానే పురుగుల మందు కలిపినట్లు-అంగీకరించాడు. నిర్మల్‌లో ఉన్న తన సోదరుడి ఇంటి నుంచి పురుగుల మందు తీసుకొచ్చి.. పాఠశాల వంట గది తాళాన్ని పగలగొట్టి నీటిలో కలిపినట్లు అంగీకరించాడు. కుటుంబ కలహాల కారణంగా గత కొంతకాలంగా నిందితుడు మానసికంగా ఇబ్బందిపడుతున్నట్లు దర్యాప్తులో గుర్తించాం. తన ఇంట్లో వారిపై ఉన్న కోపంతో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. నిందితుడిని అరెస్టు చేశాం. అని ఎస్పీ వెల్లడించారు. ఈ ఘటన వల్ల పాఠశాల విద్యార్థులకు ఎలాంటి అపాయం జరగలేదని ఎస్పీ తెలిపారు.

# వర్సిటీ భూములపై సర్కార్‌కు చెంపదెబ్బ

**కంచగచ్చబౌలి భూములపై సుప్రీం సీరియస్**

**సుప్రీం మార్గదర్శకాలు విస్మరించి చెట్ల నరికివేతపై ఆగ్రహం**

**ఆ భూముల్లోనే తాత్కాలిక జైలు నిర్మించి అధికారులను వేస్తాం**

**నాలుగు వారాల్లో పునరుద్ధరణ నివేదిక సమర్పించాలని ఆదేశం**

**స్టేటస్‌కో కొనసాగుతుందని వెల్లడి...విచారణ మే 15కు వాయిదా**



**న్యూఢిల్లీ,ఏప్రిల్16:** కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలని అన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కో కొనసాగుతుందని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరఫున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు-, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని.. ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని.. చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి హెచ్చరించారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లు- కొట్టేసినందుకు సీఎస్ సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎస్‌ను కాపాడాలనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. పునరుద్ధరణ ఎలా చేస్తారు? ఎంతకాలంలో చేస్తారు? జంతు జాలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ సుప్రీంకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడటానికి మేము ఇక్కడ ఉన్నాం. అధికారుల అనుమతి లేకుండా ఎన్ని చెట్లను నరికివేశారో అనే ఆందోళన మాత్రమే ఉంది. చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి. మేము బుల్డోజర్ ఉనికి, 100 ఎకరాల అడవిని తొలగించడం గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నాం. మీరు నిర్మించాలనుకుంటే, మీరు అనుమతులు తీసుకొని ఉండాలి అని జస్టిస్ అన్నారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిస్థితి, తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి, ఐటి పార్కు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన వివారలను కోర్టుకు చెప్పారు. అయితే వంద ఎకరాల్లో జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చాలన్న విషయం పైనే మేము దృష్టి సారించాలని అంటున్నామని జస్టిస్ గవాయ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం.ఆ భూముల్లో ఉన్న జంతుజాలాన్ని ఎలా సంరక్షిస్తారో చెప్పాలన్నారు. ఆర్టికల్ 142 కింద పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం. పునరుద్ధరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, మీ అధికారులను తాత్కాలికంగా జైలుకు పంపిస్తాం అని కఠినంగానే అన్నారు. 100 ఎకరాల్లో జరిగిన నష్టం కారణంగా ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించేందుకు అవసరమైన తక్షణ చర్యలను పరిశీలించి, అమలులోకి తీసుకురావాలని తెలంగాణ వన్యప్రాణి సంరక్షణాధికారిని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. పునరుద్ధరణ ఎలా చేస్తారు, ఎంత కాలంలో చేస్తారు, జంతు జలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి విచారణను మే 15కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

# అక్రమ వసలదారులకు ట్రంప్ బంపర్ ఆఫర్

## - స్వీయ బిష్కరణ పథకం అందచేస్తామని ప్రకటన - విమాన ఖర్చులతో పాటు, దారి బత్తెం ఇస్తామని వెల్లడి

**వాషింగ్టన్,ఏప్రిల్16:** అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించేందుకు ఇన్నాళ్లూ కఠిన నిబంధనలు అమలు చేస్తూ వచ్చిన అమెరికా ప్రభుత్వం.. తాజాగా వారికి ఓ బంపర్‌ఆఫర్ ఇచ్చింది. ఎవరైతే స్వచ్ఛందంగా అమెరికా వీడి తమ స్వదేశానికి వెళ్లిపోతారో.. వారికి విమాన టికెట్లతో పాటూ కొంత ఆర్థిక సాయం కూడా చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అమెరికా నుంచి బయటికి పంపించడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. అమెరికాలోని వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ దేశం విడిచివెళ్లేవారికి విమాన ఛార్జీలు, స్టైఫండ్‌ను అందిస్తున్నట్లు- చెప్పారు. ఈ సందర్భంగా యాంకర్ ట్రంప్‌కు ఓ వీడియో చూపించారు. ఓ వ్యక్తి 20 ఏళ్ల క్రితం చట్టవిరుద్ధంగా అమెరికాకు వచ్చాడని, ప్రస్తుతం అతికి పిల్లలు కూడా ఉన్నారని ఆ వీడియో సారాంశం. తాను ఓటు వేయలేకపోయినా, తాను ట్రంప్‌కు మద్దతు ఇచ్చేవాడినని ఆ వ్యక్తి తెలిపారు. ఈ వీడియో చూసిన ట్రంప్.. ఇలాంటి వ్యక్తిని తమ దేశంలో ఉంచుకోవాలని అనుకున్నట్లు-చెప్పారు. ఇలాంటి వారి వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని కూడా చెప్పారు. వలసదారులను దేశం నుంచి పంపించడమే తమ ప్రథమ లక్ష్యమని, అయితే వారు ఉండడానికి అర్హులని తేలితే.. తిరిగి వెనక్కి తీసుకురావడానికి కూడా అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. స్వీయ బహిష్కరణకు తుది ఉత్తర్వులు పొంది కూడా 30 రోజులు దాటి అమెరికాలో నివసిస్తున్న వారికి రోజుకు 998 డాలర్లు జరిమానాగా విధిస్తామని అమెరికా ప్రభుత్వం హెచ్చరించిన విషయం తెలిసిందే.

ఈ సందర్భంగా స్వీయ బహిష్కరణ వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు. స్వతహాగా దేశాన్ని విడిచిపెట్టి వెళ్లడం వెళ్లాలనేకునే వారికి సాయం అందిస్తామని చెప్పారు. తమ దేశాలకు వెళ్లే క్రమంలో చార్జీలను భరించలేకపోతే.. సబ్సిడీ విమాన సర్వీసుకు కూడా అర్హులవుతారని అధికారులు పేర్కొన్నారు.

# సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

**కాంగ్రెస్ పర్యావరణ విధ్వంసాన్ని గుర్తించిన ధర్మాసనం**

**మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి**

**హైదరాబాద్,ఏప్రిల్16:** కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైందో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బాధ్యత గల ప్రభుత్వం, కావాలనే సెలవు దినాల్లో బుల్‌డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు-. విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- తన రిపోర్టుతో కళ్లు తెరిపించింది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా వ్యవహరిస్తే సభ్య సమాజం, న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోవని.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ముందుకు వస్తాయని గతంలోనూ అనేక సార్లు నిరూపనైంది. ఈరోజు కూడా అదే జరిగింది. విధ్వంసమే విధానంగా సాగుతున్నది రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన.. నాడు హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చి అరాచకం. నేడు బుల్‌డోజర్లతో పర్యావరణ హననం. మాకు న్యాయస్థానాల మీద ఎంతో గౌరవం ఉంది. అందుకే బాధ్యతగా బిఆర్ఎస్ పార్టీ తరుపున సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ-కి నివేదిక ఇచ్చాం. ఆధారాలతో సహా వాస్తవాలు వివరించాం. వృక్షో రక్షతి రక్షిత అని పెద్దలంటే, వృక్షో భక్షతి అన్నట్లుగా తయారైన రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేం దుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకం కావాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# ఉర్దూ దేశీయ భాషే


**దానిని తిరస్కరించే అధికారం లేదు**

**ఓ కేసులో సుప్రీం కోర్టు స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ,ఏప్రిల్16:** సైన్‌బోర్డులకు ఉర్దూ భాషను వాడడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మహారాష్ట్రలోని ఓ మున్సిపల్ కౌన్సిల్‌కు ఉర్దూ భాషలో రాసిన సైన్ బోర్డు ఉండడాన్ని కోర్టు అంగీకరించింది. జస్టిస్ సుధాన్షు దూలియా, కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పు ఇచ్చింది. ఉర్దూ, మరాఠీ భాషకు రాజ్యాంగం ప్రకారం ఒకే రకమైన హోదా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. కేవలం మరాఠీ మాత్రమే వాడాలన్న వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వర్షతై సంజయ్ బగడే అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీ-షన్‌ను కోర్టు కొట్టివేసింది. పాటూరు పట్టణంలో ఆయన మాజీ కౌన్సిలర్. పాటూరు మున్సిపల్ కౌన్సిల్ నేమ్‌బోర్డును ఉర్దూలో రాయడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఉర్దూ భాష పుట్టింది ఇండియాలోనే అని, కానీ ఆ భాష ముస్లింలకు సొంతమైందని కోర్టు పేర్కొన్నది. హిందువులకు హిందీ భాషను, ముస్లింలకు ఉర్దూ భాషను బ్రిటీ-ష్ పాలకులు అంటగట్టారని కోర్టు తెలిపింది. అయితే ఉర్దూ భాష గురించి చర్చించే సందర్భం ఇది కాదు అని, కానీ హిందీ, ఉర్దూ భాషలు మిక్స్ అయ్యాయని, హిందీ భాష ఎక్కువ శాతం సంస్కృత భాషగా.. ఉర్దూ భాష పర్షియన్ భాషగా గుర్తింపు తెచ్చుకున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. కానీ బ్రిటీష్ పాలకులు మతం ఆధారంగా రెండు భాషలను విభజించినట్లు అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. ఇప్పుడు హిందీ భాషను హిందువుల భాషగా, ఉర్దూ భాషను ముస్లింల భాషగా అర్థం చేసుకుంటున్నారని కోర్టు తెలపంది. చాలా దయనీయమైన పరిస్థితి ఎదురైందని, వాస్తవానికి ఐకమత్యం నుంచి విభజన ఏర్పడిందని కోర్టు పేర్కొన్నది. ఉర్దూ భాషకు ఇండియాలో ఆనవాళ్లు ఉన్నాయని, ఒక మతానికి ఆ భాషను ఆపాదించలేమని కోర్టు తెలిపింది. ఉర్దూ భాషను ఓ ఏలియన్‌గా భారతీయులు చూస్తున్నారని, కానీ ఇది నిజం కాదు అని, మరాఠీ.. హిందీ భాషల తరహాలోనే ఉర్దూ భాష కూడా ఇండో-ఆర్యన్ లాంగ్వేజే అని కోర్టు తెలిపింది. ఉర్దూ భాష ఈ నేలపైనే పుట్టినట్లు కోర్టు చెప్పింది. ఆ భాష ఇక్కడే అభివృద్ధి చెంది, వర్ధిల్లినట్లు కోర్టు పేర్కొన్నది. శతాబ్దాల నుంచి ఆ భాష మరింత పదునెక్కిందని, ఎంతో మంది కవులకు చాలా ఇష్టమైన భాషగా మారినట్లు- కోర్టు వెల్లడించింది. మహారాష్ట్ర లోకల్ అథారిటీ లాంగ్వేజ్ యాక్టు 2022 ప్రకారం ఉర్దూ భాషను వాడరాదు అని పిటీ-షనర్ కోర్టులో వాదించారు. కానీ ఆ చట్టం ప్రకారం ఉర్దూను నిషేధిత భాషగా చూడలేమని సుప్రీంకోర్టు చెప్పింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్రకారం మరాఠీ, ఉర్దూ భాషలు ఒక్కటే అని కోర్టు పేర్కొన్నది.

# నీటి కరువుకు కాంగ్రెస్‌దే బాధ్యత

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్,ఏప్రిల్16:** వేసవి నేపథ్యంలో రాష్ట్రంలోని పలుచోట్ల భూగర్భజలాలు తగ్గడం, నీటి ఎద్దడి పెరగడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు సాగు నీళ్ల కోసం రైతుల గోస పడితే.. ఇప్పుడు తాగు నీళ్ల కోసం ప్రజల ఘోష పడాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో పొలాలు తడారిపోతున్నాయని.. ప్రజల బతుకులు ఎడారి అయిపోతున్నాయని ఆవేదన చెందారు.కాంగ్రెస్ నాయకులు ముందుచూపు లేమి, నిర్లక్ష్యంతో ప్రాజెక్టులో నీళ్లు ఒడిసిపట్టలేదని.. చెరువులు నింపలేదని, భూగర్భ జలాలు పెంచలేదని హరీశ్‌రావు తెలిపారు. ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు సరఫరా చేయడం లేదని అన్నారు. కేసీఆర్ ఇంటింటికీ నల్లాలు ఏర్పాటు-చేసి తాగు నీళ్లిస్తే, రేవంత్ రెడ్డి కనీసం ఆ పథకాన్ని కొనసాగించలేక పోతున్నాడని విమర్శించారు. ఉమ్మడి పాలన నాటి బిందెలు, డ్రమ్ములు మళ్లీ రోడ్లపై కనిపిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ ఆత్మగల్ల పాలకుడికి, తెలంగాణ ప్రయోజనాలు పట్టని పాపాత్ముడికి ఉన్న తేడా ఇది అని వివరించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కృత్రిమ కరువు అని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనావైఫల్యం తెచ్చిన ప్రజల క'న్నీటి' కరువు అని అన్నారు. ఇకనైనా, ముఖ్యమంత్రి, మంత్రులు అబద్ధాల ప్రవాహాన్ని పారించడం మానేసి, ప్రజల ఇళ్లకు తాగు నీటిని పారించాలని ఎక్స్ వేదికగా సూచించారు.



# ఏడాది చివరలో స్పిరిట్ సెట్స్‌లోకి ప్రభాస్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బడ్జెట్‌తో నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీకి సంబంధించి ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఏడాది చివరిలో 'స్పిరిట్' సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి మరో అప్‌డేట్ వచ్చింది. ప్రభాస్ ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్‌లను పూర్తి చేసిన తర్వాతే సందీప్ రెడ్డి స్పిరిట్‌లో జాయిన్ కాబోతున్నట్లు తెలుస్తుంది. స్పిరిట్ షూటింగ్ మొత్తం 120 రోజులకు పైగా జరగనుందని, అందులో 90 రోజులకు పైగా ప్రభాస్ పాల్గొననున్నారని సమాచారం. ఈ సినిమా కోసం ప్రభాస్ జిమ్‌లో తీవ్రంగా వర్కవుట్ చేస్తూ కొత్త లుక్‌ను సిద్ధం చేస్తున్నారట. ఇప్పటివరకూ చూడని ప్రత్యేకమైన లుక్‌లో ఆయన ఈ చిత్రంలో కనిపించనున్నట్లు- తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తాజాగా అమెరికాలో జరిగిన ఓ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. స్పిరిట్ సినిమా షూటింగ్‌ను మెక్సికోలో జరుపబోతున్నట్లు ప్రకటించాడు. ఇంతకంటే ఏం అప్‌డేట్ ఇవ్వలేమని తెలిపాడు. దీంతో ఈ సినిమాకు సంబంధించిన ఏ వార్త అయినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా దీనికి సంబంధించిన కొన్ని వార్తలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. ఈ షెడ్యూల్‌లో 90 రోజులకు పైగా ప్రభాస్ పాల్గొననున్నారని టాక్. తన లుక్ కోసం జిమ్‌లో వర్క్‌వుట్ చేయనున్నారట. ఇందులో ప్రభాస్ ఇప్పటివరకూ చూడని లుక్‌లో కనిపించనున్నట్లు- సమాచారం. తాజాగా యూఎస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సందీప్ వంగా మాట్లాడుతూ దీని షూటింగ్ అప్‌డేట్ పంచుకున్నారు. చిత్రీకరణ కోసం మెక్సికోలోని కొన్ని ప్రాంతాలు పరిశీలిస్తున్నట్లు- తెలిపారు. సందీప్ వంగాకు సంబంధించిన మరో వార్త కూడా నెట్టింట వైరల్‌గా మారింది. ఈ డైరెక్టర్ రామ్‌చరణ్‌తో ఓ సినిమా చేయనున్నట్లు- తెలుస్తోంది. రామ్ చరణ్ 'పెద్ది' పూర్తయిన తర్వాత ఈ సినిమా ప్రారంభించ నున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం చరణ్ అభిమానులు ఎదురుచూస్తున్నారు.

## బంధం బలంగా ఉండాలంటే..
# ఒంటరితనం రావద్దు
### రష్మిక హాట్ కామెంట్స్

ప్రజంట్ బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ లో బాగా వినిపిస్తున్న పేరు రష్మిక మందన. సక్సెస్‌లతో దూసుకపోతున్న ఈ ముద్దుగుమ్మ క్షణం తీరిక లేకుంగా వరుస షూటింగ్‌లతో బిజీగా ఉంది. బాలీవుడ్‌లో క్రేజీ స్టార్‌గా మారిపోయిన రష్మిక.. ఆయుష్మాన్ ఖురానా తో 'థామా' అనే చిత్రంలో బిజీగా ఉంది. ఇది హారర్ మూవీ కావడంతో గత కొన్ని రోజుల నుంచి నైట్ షూట్ అంటూ తిరుగుతోంది. ఇక మూవీస్ విషయం కాస్త పక్కన పెడితే. రౌడి హీరో విజయ్, రష్మిక ఇద్దరు డేటింగ్‌లో ఉన్నారన్నే వార్తలు ఎప్పటి నుంచో వింటున్నాం. చాలా సార్లు వీరిద్దరు మేము జస్ట్ ఫ్రెండ్ అని చెప్పిన.. ఏ వెకేషన్‌లకు వెళ్లినా ఇద్దరు కలిసే వెళతారు. ఇద్దరూ ఒకే చోట ఉంటారు.. కానీ వేర్వేరు ఫొటోలను షేర్ చేస్తుంటారు. అయితే తాజాగా రష్మిక రిలేషన్ షిప్ గురించి ఓ పోస్ట్ పెట్టింది.. రష్మిక కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఆమెకు సంబంధించిన ప్రతి ఒక అప్ డేట్ అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా 'రిలేషన్ స్ట్రాంగ్‌గా ఉండాలంటే పాటించాల్సిన రూల్ ఏంటో తెలుసా? ఎప్పుడూ ఏ క్షణం అయినా సరే ఒంటరిగా బాధపడే రోజు రాకుండా చూసుకోవాలి.. కష్టసుఖాల్లో ఇద్దరూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ.. ఎట్టి పరిస్థితుల్లోనూ చేయి విడవద్దు అనే రూల్ పెట్టుకుంటే చాలు' అని ఎక్కడో వచ్చిన ఓ పోస్ట్‌ను, తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. అంతే కాదు 'ఈ రూల్‌ని నేను కూడా నేను కూడా అంగీకరిస్తున్నా.. ఒప్పుకుంటున్నా' అని రష్మిక రాసుకొచ్చింది.

## సూపర్ ఓవర్‌లో ఓడిన రాజస్థాన్..
# ఉత్కంఠ పోరులో ఢిల్లీ విజయం

**చేజేతులా మ్యాచ్ కోల్పోయిన రాజస్థాన్**

**జైస్వాల్, రానా అర్ధసెంచరీలు వృథా**





ఢిల్లీ: ఐపీఎల్ మరో పోరు దుమ్మురేపింది! పంజాబ్ కింగ్, కోల్‌కతా నైట్‌రైడర్స్ లోస్కోరింగ్ మ్యాచ్ అభిమానుల మదిలో నుంచి చెరిగిపోక ముందే ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ పోరు పతాక స్థాయికి తీసుకెళ్లింది. బుధవారం జరిగిన ఈ సీజన్ తొలి సూపర్ ఓవర్ పోరులో రాజస్థాన్‌పై ఢిల్లీ ఉత్కంఠ విజయం సాధించింది. ఢిల్లీ నిర్దేశించిన 189 పరుగుల లక్ష్యఛేదనలో రాజస్థాన్ 20 ఓవర్లలో 188/4 స్కోరు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(37 బంతుల్లో 51, 3ఫోర్లు, 4సిక్సలు), నితీశ్‌రానా(28 బంతుల్లో 51, 6ఫోర్లు, 2సిక్సలు) అర్ధసెంచరీలతో విజృంభించారు. వీరిద్దరు ఢిల్లీ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ భారీ షాట్లతో విరుచుకుపడ్డారు. ఆఖర్లో ధృవ్ జురెల్(17 బంతుల్లో 26, 2సిక్సలు), హెట్‌మైర్(9 బంతుల్లో 15 నాటౌట్, ఫోర్) జట్టును గెలిపించేందుకు చేసిన ప్రయత్నం నెరవేరలేదు. స్టార్క్, అక్షర్, కుల్దీప్ ఒక్కో వికెట్ తీశారు. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ.. అభిషేక్ పొరెల్ (37 బంతుల్లో 49, 5 ఫోర్లు, 1 సిక్స్), కేఎల్ రాహుల్ (32 బంతుల్లో 38, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించడంతో 20 ఓవర్లలో 188/5 స్కోరు చేసింది. ఆర్చర్(2/32)కు రెండు వికెట్లు దక్కాయి.

**జైస్వాల్, రానా రాణించినా:**

ఛేదనలో రాయల్స్ ఇన్నింగ్స్ సైతం వేగంగానే ప్రారంభమైంది. శాంసన్ (19 బంతుల్లో 31 రిటైర్డ్ హర్ట్, 2 ఫోర్లు, 3 సిక్సర్లు), జైస్వాల్ దూకుడుగా ఆడారు. ఈ ఇద్దరూ ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన ముకేశ్ కుమార్‌ను లక్ష్యంగా చేసుకుని భారీ షాట్లు ఆడారు. ముకేశ్ రెండో ఓవర్లో ఇద్దరూ తలా ఓ సిక్సర్ కొట్టారు. స్టార్క్ 3వ ఓవర్లో జైసాల్.. 4, 6, 4తో 19 రన్స్ రాబట్టాడు. పేసర్లతో లాభం లేదని అక్షర్.. స్పిన్నర్ విప్రాజ్‌కు బంతినివ్వగా శాంసన్.. ఓ ఫోర్, సిక్సర్‌తో అతడికి స్వాగతం పలికాడు. కానీ అదే ఓవర్లో కట్ షాట్ ఆడే క్రమంలో పక్కటెముకలు పట్టేయడంతో అతడు రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. శాంసన్ స్థానంలో వచ్చిన పరాగ్ (8) నిరాశపరిచాడు. 34 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తిచేసిన జైస్వాల్‌ను కుల్దీప్ ఔట్ చేశాడు. అప్పటికే క్రీజులో కుదురుకున్న రానా..అక్షర్‌పటేల్‌ను లక్ష్యంగా చేసుకుంటూ 15వ ఓవర్‌లో ఓ భారీ సిక్స్‌కు తోడు రెండు ఫోర్లతో అరుసుకున్నాడు. అయితే రానా నిష్క్రమణతో రాయల్స్ ఇన్నింగ్స్ గాడి తప్పింది. స్టార్క్ వేసిన ఆఖరి ఓవర్‌లో విజయానికి 9 పరుగులు అవసరం కాగా జురెల్ వికెట్ కోల్పోయిన రాజస్థాన్ 8 పరుగులకే పరిమితమైంది. దీంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది.

# బ్యాటింగ్ వైఫల్యంపై రహానే నిరాశ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో భాగంగా ఏప్రిల్ 15న పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య ఉత్కంఠభరితమైన మ్యాచ్ జరిగింది. పంజాబ్ కింగ్స్ 16 పరుగుల తేడాతో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై విజయం సాధించింది. కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే తప్పుడు నిర్ణయం ఆ జట్టుకు భారీ నష్టాన్ని మిగిల్చింది. రహానే ఔట్ అయిన తర్వాత కేకేఆర్ బ్యాటింగ్ తడబడింది. మ్యాచ్ తర్వాత అజింక్య రహానే పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో మాట్లాడి తన బ్యాటింగ్ వైఫల్యంపై నిరాశను వ్యక్తం చేశాడు.మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ 111 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యఛేదనలో కేకేఆర్ 95 పరుగులకే ఆలౌట్ అయింది. కేకేఆర్ కు మంచి ఆరంభం లభించినా.. రహానే ఔట్ అయిన తర్వాత జట్టు కోలుకోలేకపోయింది. యుజ్వేంద్ర చాహల్ అద్భుతంగా బౌలింగ్ చేసి 4 వికెట్లు పడగొట్టాడు. మ్యాచ్ తర్వాత రహానే చాలా నిరాశ చెందాడు. తన ఒక్క తప్పు వల్లే జట్టు ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చిందని రహానే చెప్పాడు. రహానే శ్రేయస్ అయ్యర్‌తో సరదాగా మాట్లాడాడు. నేను పనికి రాని బ్యాటింగ్ చేశానని.. నవ్వుతూ శ్రేయస్ అయ్యర్ తో రహానే మరాఠీలో అన్నాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య మంగళవారం చండీగఢ్ వేదికగా మ్యాచ్ జరిగింది. లక్ష్యఛేదనలో కేకేఆర్ జట్టు 7.3 ఓవర్లలో 3 వికెట్లుకు 62 పరుగులతో మంచి స్థితిలోనే ఉంది. కానీ రహానే ఔట్ అయిన తర్వాత మ్యాచ్ మలుపు తిరిగింది. యుజ్వేంద్ర చాహల్ బౌలింగ్‌లో రహానే ఎల్బీడబ్ల్యూగా ఔటయ్యాడు. రహానే రివ్యూ కూడా తీసుకోలేదు. రహానే రివ్యూ తీసుకుని ఉంటే ఔట్ అయ్యేవాడు కాదు. రహానే వికెట్ పడిన తర్వాత కేకేఆర్ 17 పరుగుల లోపే 5 వికెట్లను కోల్పోయింది. కేకేఆర్ జట్టు స్కోరు 79 పరుగులకు 8 వికెట్లుగా మారింది. ఆండ్రీ రస్సెల్ సిక్సర్లు, ఫోర్లు కొట్టడం ద్వారా ఆశలు రేకెత్తించాడు.కానీ పంజాబ్ కింగ్స్ బౌలర్లు అర్ష్‌దీప్ సింగ్, మార్కో జాన్సెన్ చివరి రెండు వికెట్లు తీసి కేకేఆర్ ను 95 పరుగులకే ఆలౌట్ చేశారు.ఐపీఎల్ చరిత్రలో అత్యల్ప స్కోరును పంజాబ్ కింగ్స్ 16 పరుగుల తేడాతో గెలుచుకుంది. మ్యాచ్ గెలిచిన తర్వాత పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లు సంబరాలు చేసుకున్నారు. దీని తర్వాత రెండు జట్ల ఆటగాళ్లు కరచాలనం చేసుకున్నారు. ఆ సమయంలో కేకేఆర్ కెప్టెన్ రహానే శ్రేయస్ అయ్యర్ తో మాట్లాడాడు. ఆ సమయంలో రహానే ముఖంలో చిరునవ్వు కనిపించింది. ఐపీఎల్ చరిత్రలో అత్యల్ప స్కోరును పంజాబ్ కింగ్స్ 16 పరుగుల తేడాతో గెలుచుకుంది. మ్యాచ్ గెలిచిన తర్వాత, పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లు విపరీతంగా సంబరాలు చేసుకున్నారు. దీని తరువాత రెండు జట్ల ఆటగాళ్లు కరచాలనం చేసుకున్నారు. రహానే కేకేఆర్ జట్టుకు నాయకత్వం వహించాడు. అతని ముందు పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ ఉన్నాడు. రహానే అయ్యర్ తో మాట్లాడాడు, అతని ముఖంలో చిరునవ్వు కనిపించింది. మ్యాచ్ అనంతరం రహానే మాట్లాడుతూ.. "మేము చాలా పేలవంగా బ్యాటింగ్ చేశాం. పూర్తి బాధ్యత తీసుకుంటాం. ఈ మైదానంలో బౌలర్లు బాగా రాణించారు. బలమైన బ్యాటింగ్ లైనప్ ను 111 పరుగులకే పరిమితం చేశారు." అని అన్నాడు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146




**హైదరాబాద్?లో సూరానా గ్రూప్, సాయిసూర్య డెవలపర్స్ పై ఈడీ సోదాలు**

తొవ్వ ,ఎల్బీ నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 16:
సురానా గ్రూప్ చైర్మన్ నరేందర్, డైరెక్టర్ దేవేందర్ ఇళ్లల్లో, కార్యాలయాల్లో ఈడీ సోదాలు జరుపుతున్నాయి.సురానా గ్రూప్ తో అనుసంధానంగా ఉన్న సాయిసూర్య డెవలపర్స్ పైనా కూడా దాడులు చేస్తున్నారు.మనీలాండరింగ్‌తో పాటు విదేశాలకు డబ్బులు తరలించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఏకకాలంలో 10 చోట్ల సోదాలు చేస్తున్న చెన్నై ఈడీ బృందాలు.సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, జూబ్లీహిల్స్, మాదాపూర్లో తనిఖీలు చేసారు.రెండు నెలల క్రితం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన ఈడి.మొత్తం రెండు టీములతో సోదాలు నిర్వహిస్తున్న ఈడి బృందం.


# తొవ్వ

epaper.thovvanews.in
web:thovvanews.in

గురువారం 17 - 04 - 2025

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 255 ఎడిటర్ : ముఖేష్ వీరంటి పేజిలు : 4 వెల : 5/-


## రాష్ట్ర మంత్రులను కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



తోవ్వ,బయ్యారం,ఏప్రిల్ 16.
ఇల్లందు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పథకాలకు నిధులు నియోజకవర్గ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,అయన సతీమణి నందిని ని, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు నీ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,ఇల్లందు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్,ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రజతోత్సవ భారీ బహిరంగ సభా వేదిక స్థలాన్ని పరిశీలన మాజీ మంత్రులు



తొవ్వ , డెస్క్ , ఏప్రిల్ 16:
ఈ నెల 27 వ తేదీన జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ వేదిక సభా స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు , సత్యవతి రాథోడ్ , ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి , రాకేష్ రెడ్డి నన్నపునేని. నరేందర్ వారి తో పాటు ముఖ్య బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు , కార్యకర్తలు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

# కేసిఆర్ తోనె తెలంగాణకు శ్రీ రామరక్ష....

## స్థానిక ఎన్నికలు పెట్టే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదు..!

## రజతోత్సవ సభను విజయవంతం చేయండి ... పాలకుర్తి సత్తా చూపిద్దాం

## మాజీ మంత్రి వర్యులుఎర్రబెల్లి దయాకర్ రావు గారు



తొవ్వ ,పాలకుర్తి ,ఏప్రిల్ 16:
ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించబోతున్నామని రజతోత్సవ సభను విజయవంతం చేసి పాలకుర్తి సత్తా చూపించాలని మాజీ మంత్రి దయాకర్ రావు కార్యకర్తలకు బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులకు పిలుపునిచ్చారు బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రజతోత్సవ సన్నాహక సమవేశంలో మాట్లాడుతూ 27 న జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు ముఖ్య కార్యకర్తలు తరలిరావాలని,ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందని తెలిపారు..గ్రామ పంచాయతీ రాజ్ వ్యవస్థ పూర్తిగా పడకేసిందని,మనం ఉన్నప్పుడు పచ్చగా కళకళలాడిన పల్లే ప్రకృతి వనం ఇప్పుడు ఎండిపోయాయి తెలిపారు.పల్లె ప్రకృతి వనాలు నరికేసిన పట్టించుకునే నాథుడు లేడని అన్నారు,కళ్యాణ లక్ష్మి పథకం కింద మనం చీరతో పాటు లక్ష చెక్కు ఇచ్చే వాళ్ళంమని గుర్తుచేశారు. వాళ్ళ ప్రభుత్వం లో తులం బంగారం దేవుడెరుగు అసలు కల్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వడం లేదన్నారు . అధికారంలోకి రావడం కోసం దళితులకు,రైతులకు మాయమాటలు చెప్పిరని, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి మీద ప్రణాళిక లేదని,పారిశుధ్యం మీద శ్రద్ధ లేదని తెలిపారు..కె సీఆర్ ఆనవాళ్లు చెరుపుదాం అనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి లేదని,రైతు బంధు లేదు,రుణమాఫి లేదు పూర్తిగా అమలు కాలేదని ఒకప్పుడు సక్రమంగా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని, అన్నారు ఇది వాయిదాల ప్రభుత్వం తప్ప అభివృద్ధి చేసే ప్రభుత్వం కాదని తెలిపారు..ప్రజలంతా పెద్ద ఎత్తున సమావేశానికి హాజరై విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## అత్యుత్తమ పనితీరుతో తెలంగాణ పోలీసు శాఖ దేశంలోనే అగ్రస్థానంలో

తొవ్వ : 16 ఏప్రిల్ ,హైదరాబాద్ ప్రతినిధి
ముఖ్యమంత్రి రేవంత రెడ్డి యావత్ పోలీసు సిబ్బందికి అభినందనలు తెలిపారు. 'ఇండియా జస్టిస్ రిపోర్ట్–2025' ప్రకారం, కోటి కంటే ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాలలో పోలీసింగ్ విషయంలో తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలిచింది. టాటా ట్రస్ట్, సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, కామన్ కాజ్ వంటి ప్రఖ్యాత సంస్థలు రూపొందించిన ఈ నివేదికలో తెలంగాణకు గొప్ప గుర్తింపు దక్కడం రాష్ట్ర పోలీసుల కృషికి దక్కిన గౌరవమని, ఈ ఘనత రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని ముఖ్యమంత్రి అన్నారు.శాంతిభద్రతలు కాపాడడం, నేరాలను నియంత్రించడం, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల నమోదులో పారదర్శకత చూపడం ద్వారా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతి, న్యాయం నిలబెట్టడంలో విజయవంతమయ్యారని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు.రాజీలేని కర్తవ్య నిర్వహణతో పోలీసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచారని, ప్రజా పాలనలో ఈ విజయం పోలీసు శాఖ సమిష్టి కృషి ఫలితమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి విజయాలను తెలంగాణ పోలీసులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

MAHABUBABAD DIST NEWS

తొవ్వ

సోమవారం 14 - 04 - 2025

PAGE 4

జనరల్ న్యూస్

https://epaper.thovvanews.in







## రానున్నది బీ ఆర్ ఎస్ ప్రభుత్వమే

## గుడిపూడి నవీన్ రావు

### నేడు మరిపెడ లో బీఆర్ఎస్ సన్నాహక సభ



తొవ్వ, డోర్నకల్ ప్రతినిధి, ఏప్రిల్ 16:

రాష్ట్రంలో రానున్నది కేసీఅర్ నాయకత్వంలోని బీ ఆర్ ఎస్ ప్రభుత్వమేనని జిల్లా మాజీ గ్రంథాలయం ఛైర్మన్ నవీన్ రావు అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఐక్యంగా ఉండి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల కు వివరించల న్నారు. గురువారము మరిపెడ లో మధ్యాహ్నం నిర్వహించనున్న ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీ శ్రీమతి మాలోతు కవిత , ప్రియతమ మాజీ మంత్రి,డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ రానున్నారని తెలిపారు.

## గాలివాన బీభత్సం.... మామిడి రైతులకు అపార నష్టం

### మామిడి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాల వినతి



తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 16:

మంగళవారం రాత్రి గాలివాన బీభత్సంతో మండలంలోని మామిడి తోటల రైతులకు అపార నష్టం జరిగిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఆయా గ్రామాల్లోని మామిడి రైతులు సొంటి రెడ్డి మల్లారెడ్డి, గుండెబోయిన సోమయ్య, మెరుగు మల్లయ్య, పర్నేప్రభాకర్ రెడ్డి, దొనికని రామస్వామి గౌడ్, డొని కెన సుభాష్ గౌడ్, తెలిపిన వివరాల ప్రకారం సుమారు రాత్రి 12 గంటల సమయంలో గాలి వాన బీభత్సంతో మామిడి తోటల్లో కాయలు పరిచినట్లుగా రాలయని ఆవేదన వ్యక్తం చేశారు. గంటల్లోనే లక్షల రూపాయల వంట నష్టపోయామన్నారు. లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టి మామిడి పంట కోసం శ్రమించామన్నారు. ఈ నష్టం వల్ల కుటుంబాలు అప్పులు తీర్చలేక రోడ్డున పడే పరిస్థితి దాపురించిందని కన్నీటి పర్యంతమయ్యారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులకు ఎకరాకు 50,000 నష్టపరిహారం అందించాలని రైతు సంఘాల నేతలు ప్రభుత్వాన్ని కోరారు.

## ఆరుట్ల గ్రామంలో చలివేంద్రం ప్రారంభం



తొవ్వ ,మంచాల ,ఏప్రిల్ 16:

ఆరుట్ల గ్రామములో చలివేంద్రాన్ని బుధవారం ఇబ్రహీంపట్నం జెఎసి చైర్మన్ కంబాలపల్లి భాస్కర్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరుట్ల గ్రామంలో గత సంవత్సరం ఈ సంవత్సరం మంకు గణేష్ పెయింటర్ తను రోజు కూలి చేసి దాచిన డబ్బులతో చలి వేంద్రాన్ని ప్రారంభించారు సేవ చేయాలన్న దృక్పథంతో వచ్చి పోయే ప్రయాణికులకు ఆరుట్ల గ్రామస్తులకు ఒక మంచినీళ్లు చలివేంద్రం ఏర్పాటుచేయడం గణేష్ ను ఎంతో అభినందించాలి అన్నారు .చాలామంది డబ్బులు ఉన్నఇలాంటి కార్యక్రమములు చేయడానికి ముందుకు రారని అన్నారు కానీ ఒక రోజు కూలి చేసే వ్యక్తి ఒక చలివేంద్రాన్ని ముందుకొచ్చి ఒక నీటి బిందువు ఒక ప్రాణాన్ని కాపాడుతుందని తను చేసే పని ఎండల చేస్తున్నప్పుడు దాహం వేస్తే ఎంత బాధగా ఉంటుందో గుర్తేరిగి ముందుకొచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు ,

## అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 16

మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షాలకు నష్టపోయిన మామిడి, వరి ధాన్యం రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ గుగులోతు మదన్ లాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని రామన్నగూడెం ఐకెపి సెంటర్ లో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి ధాన్యం, మిర్చి మామిడి రైతులకు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రతి ఎకరాకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, రైతులకు టెంట్లు, తడవకుండా టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను కోరారు. తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగా కాకుండాబోనస్ బోగస్ చేయకుండా కొనుగోలు జరిగిన వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. అన్నదాతలను ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే రైతులతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు

## కాంగ్రెస్ పార్టీ ముస్లిం సమాజాన్ని రెచ్చగొడుతుంది...



తొవ్వ ,మహబూబాబాద్ ,ఏప్రిల్ 16:

భారతీయ జనతా పార్టీ మానుకోట జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు అధ్యక్షతన పత్రికా విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మానుకోట మాజీ ఎంపీ .బిజెపి రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు సవరణ చట్టం మీద కాంగ్రెస్ పార్టీ ముస్లిం సమాజాన్ని రెచ్చగొడుతుందని కొంతమంది ముస్లిం ఆక్రమణదారులు వక్ఫ్ భూములు ఆస్తులు అనుభవిస్తున్నారని వారి చర్యలను అడ్డుకునేందుకు జాయింట్ పార్లమెంట్ కమిటీ ద్వారా వక్ఫ్ బోర్డు సవరణ చేయడం జరిగిందని, సుమారు ఈ కమిటీ 97 వెయ్యిల వినతులు స్వీకరించారని . 1954లో ఏర్పడిన వక్ఫ్ బోర్డు బిల్లు కాంగ్రెస్ పార్టీ హయాంలో మూడుసార్లు 1945.1995.2013 సవరించారని కానీ ఇప్పుడు భారత రాజ్యాంగాన్ని అనుసరించి వక్ఫ్ రోడ్డు చట్టాన్ని సవరణ చేస్తే ఏకంగా దేశంలో వక్ఫ్ బోర్డు రద్దు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తుందనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మరియు జిల్లా నాయకులు, మానుకోట టౌన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా, రాహుల్ లపై అక్రమంగా ఈడీ కేసులు నమోదు చేయడం దుర్మార్గపు చర్య

### పేదల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గిరగాని బిక్షపతి గౌడ్




తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 16

నేషనల్ హెరాల్డ్ కేసులో ప్రధాన నిందితులుగా కాంగ్రెస్ ఆగ్రనేత సోనియాగాంధీ, లోక్ సభప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లను ఈడి చేర్చడం దుర్మార్గపు చర్య అని పేదల రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గిరగాని బిక్షపతి గౌడ్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ అధిష్టానం పిలుపులో భాగంగా మాజీ ఎంపీ వి హనుమంతరావు ఆధ్వర్యంలోరాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు సంఘీభావం తెలిపిన పేదల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ దేశంలో మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతులు నొక్కే అందుకే అక్రమంగా కేసులు పెడుతుందన్నారు. పేదల పక్షాన పోరాడే పార్టీలకు అండగా పేదల రిజర్వేషన్ పోరాట సమితి పనిచేస్తుందన్నారు. కార్పొరేట్ శక్తుల ప్రముఖస్తున్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే వారిపై చార్జిషీట్ ను విరమించుకోవాలని సంబంధిత శాఖ తోపాటు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న నేతలపై కేసులు పెట్టడం నియంతృత ధోరణికి నిదర్శనం అన్నారు. కేసులు ఉపసంహరించుకునే వరకు ఉద్యమం ఆపేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నేతలతో పాటు కాంగ్రెస్ నేతలు తదితరులున్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు

యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 16

ఏప్రిల్ 14 నుండి 20 వరకు వారోత్సవాలు సందర్భంగా రామన్నపేట లో స్థానిక పద్మశాలి కాలనీలో ఇంటిలో ఉండే వంట గ్యాస్ గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన మంటలు వ్యాప్తి చెందుతే ఎలాంటి నియమాలు నిబంధనలు పాటించాలని స్థానిక ఫైర్ స్టేషన్ లీడింగ్ ఫైర్ మాన్ రామ్ నరసయ్య మిర్జా షఫీ బేగ్, జీ రవి, ఎం పండు, జల్ల వెంకటేశం, వనం హర్షిని, చంద్రశేఖర్, ఎక్స్ ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను జయప్రదం చేయండి.

**బయ్యారం,తోవ్వ,ఏప్రిల్ 16.**

ఈనెల 27న హనుమకొండ జిల్లాలో ఎల్కతుర్తి మండలంలో జరగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ బారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు పోతుగంటి గణేష్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కావస్తున్న ప్రజల ఆకాంక్షలు,కోరికలు ఎక్కడ నెరవేరలేదని రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని,మండలంలో అధిక సంఖ్యలో ప్రజలు,పార్టీ అభిమానులు బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు,సంపత్,ఉదయ్,తదితరులు తెలిపారు

తొవ్వ
సోమవారం 14 - 04 - 2025
Page 5
జిల్లా వార్తలు

# నియోజకవర్గంలో అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయండి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావుకు ఎమ్మెల్యే వినతి

తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 16



నియోజకవర్గంలోని రెండు లక్షల రుణమాఫీకి అర్హులైన రైతుల టెక్నికల్ సమస్యను పరిష్కరించి రుణమాఫీ చేయాలని రాష్ట్ర సచివాలయంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావును కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వివిధ పనుల నిమిత్తం గ్రామాల్లోకి వెళ్లడంతో గ్రామాల్లోని రైతులు రెండు లక్షల లోపు రుణం ఉన్న మాఫీ కావడం లేదని తన దృష్టికి తీసుకురావడంతో ఆయా గ్రామాల్లోని లబ్ధిదారుల జాబితాను తీసుకొని సచివాలయంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ అందజేశామన్నారుటెక్నికల్ సమస్యల వల్ల తమ నియోజక వర్గంలో 2 లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ జరగలేదని కొన్ని బ్యాంకులు కెనరా బ్యాంక్ , సిండికేట్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్, యూనియన్ బ్యాంక్, ఎస్బిఐ బ్యాంకులలో సాంకేతిక సమస్య కారణంగా దాదాపు 10వేల మంది రైతులకు 2 లక్షల లోపు ఉండి కూడా రుణమాఫి జరగలేదన్నారు. .దీనికి సానుకూలంగా స్పందించిన సెక్రెటరీ రఘునందన్ రావు ఈ నెల 21తేదీన జరగనున్న బ్యాంకర్ల మీటింగ్ లో మహబూబాబాద్ నియోజక వర్గనికి సంబంధించిన రైతుల సమస్యను బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరలోనే రైతుల అందరికి రుణ మాఫీ అయ్యేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే డా " భూక్య మురళి నాయక్ తెలిపారు.

# 2.50వేల నల్ల బెల్లం, పట్టిక పట్టివేత

## 4గురిపై కేసు నమోదు, బొలెరో వాహనం స్వాధీనం



తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 16 బీ మండల కేంద్రానికి సమీపంలోని రామకృష్ణ క్రాస్ వద్ద అక్రమంగా నాటు సారాయికి ఉపయోగించే నల్ల బెల్లం పట్టిక తరలిస్తున్న వాహనాన్ని అదుపులోకి తీసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి సమీపంలోని రామకృష్ణ క్రాస్ వద్ద వాహన తనిఖీ లో భాగంగా అక్రమంగా నాటు సారాయికి ఉపయోగించే నల్ల బెల్లం 48 బస్తాలు రెండు బస్తాల పట్టిక రెండున్నర లక్షల విలువగల బెల్లం పట్టిక తో పాటు, బోలెరో వాహనము ను స్వాధీన పరచుకోవడం తోపాటుతరలిస్తున్న కేసముద్రం మండలంలోని గాంధీ నగర్ కు చెందిన బదవత్ సురేష్, వేమునూరు శివారు రాయిని కుంట తండా కు చెందిన.భూక్య చందు, కోమటిపల్లి గ్రామానికి చెందిన సపవటు సంతోష్, కురవి మండలం లోని జగ్య తండాకు చెందిన కేలోతు హరిసింఘ్ లను పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు. అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తామని ఆయన తెలిపారు.

# పండుగ సందర్భంగా గ్రామ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

## నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు

## సర్పంచ్ దురియా పుష్పలత



అల్లూరి జిల్లా, చింతపల్లి తొవ్వ ప్రతినిధి (ప్రశాంత్ ) ఏప్రిల్ 16 :

గ్రామ పరిశుభ్రతపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత హెచ్చరించారు. ముత్యాలమ్మ జాతరను దృష్టిలో పెట్టుకొని గ్రామ పరిసరాల్లో శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్టు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయడం వంటి నిర్లక్ష్యపు చర్యలను ఉపేక్షించము. ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతను గుర్తించి పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్తకుండీలను తప్పనిసరిగా వినియోగించాలి," అని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీలలో చెత్తను పారవేయకూడదని ఆమె స్పష్టం చేశారు. డ్రైనేజీల సమీపంలో వ్యాపారం చేస్తున్న వ్యాపారులు దీనిపై పూర్తి జాగ్రత్త వహించాలని సూచించారు. జాతర సందర్భంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే తాత్కాలిక వ్యాపారులు కూడా తమ వ్యర్థాలను చెత్తకుండీల్లోనే వేయాలని ఆమె సూచించారు."ప్రతి వ్యాపారి తన దుకాణం వద్ద చెత్తబుట్టను ఏర్పాటు చేయడం తప్పనిసరి. నిబంధనలు పాటించకపోతే జరిమానాలు తప్పవు. అదేవిధంగా ఇష్టానుసారంగా చెత్తను వేయడాన్ని గమనించినవారు వారి ఫోటోలను పంచాయతీకి పంపితే వారికి ప్రోత్సాహకంగా నగదు బహుమతి అందజేస్తాం," అని సర్పంచ్ వెల్లడించారు. పండుగ సమయంలో గ్రామ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చిన ఆమె, "స్వచ్ఛమైన చింతపల్లి మనందరిదీ. అందరం కలిసి పనిచేస్తేనే శుభ్రత సాధ్యమవుతుంది.వ్యాపారులు, గ్రామస్తులు తమ వంతు బాధ్యతగా వ్యవహరించి గ్రామానికి ఆదర్శంగా నిలవాలి," అని కోరారు.

### ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రను తక్షణం విరమించుకోవాలి

### -ఉపాధి కూలీలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి

### -అఖిల భారత రైతు కూలి సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి జి సక్రు డిమాండ్




తొవ్వ,గార్ల ఏప్రిల్ 16:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పనులను తగ్గిస్తూ పథకాన్ని రద్దు చేసే కుట్రను తక్షణం విరమించుకోవాలని, ఉపాధి కూలీలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అఖిల భారత రైతు కూలి సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి జి సక్రు డిమాండ్ చేశారు. గార్ల మండలం పరిధిలో సత్యనారాయణపురం చిన్న కిష్టాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ అఖిల భారత రైతు కూలి సంఘం కమిటీల ఆధ్వర్యంలో ఈజీఎస్ పనులను పరిశీలన చేశారు. అనంతరం అఖిలభారత రైతు కూలి సంగం జిల్లా సహాయ కార్యదర్శి జీ సక్రు ఈ సందర్భంగా మాట్లాడుతూ కూలీలకు కనీస వేతనం కింద 600 రూపాయలు, పని ప్రదేశంలో తాగునీరు మెడికల్ కిట్ నీడ వసతి ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి గ్రూపుకు ఒక మేట్ ని ఏర్పాటు చేయాలని జాబ్ కార్డు లేని ప్రతి ఒక్కరికి తక్షణమే కార్డులు మంజూరు చేయాలని కనీస ఉపాధి హామీ రోజులను వంద నుండి 200 రోజులకి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. వేసవిలో ఎండలను దృష్టిలో పెట్టుకొని కొలతలతో సంబంధం లేకుండా కనీసం 600 రూపాయలు చెల్లించాలని, ప్రమాదవశాత్తు కూలీలకు ప్రమాదం సంభవిస్తే వారికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో మరణిస్తే మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని వారం వారం క్రమం తప్పకుండా మాస్టర్ స్లిప్ లు అందించాలని, రెండు వారాలకు ఒకసారి డబ్బులు పడేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దబెటి శారద, బొమ్మ గంటి రాధా, మంకిడి భారతి, పాలెపు కళావతి, పాలెపు నాగేశ్వరరావు, రామకృష్ణ, మల్లికాంబ, బోనగిరి హుస్సేన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### కూరగాయల దుకాణాలు ఊరవతల... మాంసం చేపలు మద్యం దుకాణాలు గ్రామం నడిబొడ్డున.

### వారపు సంత దూరం కావడంతో వ్యాపారాలు లేవని గద్గోలు పెడుతున్న స్థానిక వ్యాపారస్తుల



అల్లూరి జిల్లా,చింతపల్లి తొవ్వ ప్రతినిధి. (ప్రశాంత్) ఏప్రిల్ 16 :- ఆరోగ్యాన్ని పంచే కూరగాయలు, ఆకుకూరల దుకాణాలు ఊరవతల.. ఆరోగ్యాన్ని పాడుచేసి అనారోగ్యాన్ని వ్యాపింపజేసే మాంసం, చేపలు, మద్యం దుకాణాలు ఊరి మధ్యలో ఏర్పాటు చేసి అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న చింతపల్లి మండల కేంద్రంలో తరతరాలుగా బుధవారం వారపు సంత నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు, అదే క్రమంలో ప్లాస్టిక్ నియంత్రణకు అధికారులు చర్యలు చేపడుతుండడాన్ని ఈ ప్రాంతీయులు స్వాగతిస్తున్నప్పటికీ, వారపు సంతను గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయడం శుభపరిణామమే అయినప్పటికీ, వారపు సంతను గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయడం వలన ప్రజలంతా వారపు సంత ఏర్పాటుచేసిన చోటుకు చేరిపోతుండడం వలన గ్రామంలో ఉన్న వ్యాపారస్తులకు వ్యాపారాలు జరగని పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ అనారోగ్యాన్ని కలిగించే చేపలు, మాంసం, మద్యం తదితర దుకాణాలు మాత్రం గ్రామం నడిబొడ్డున ఏర్పాటుచేసి ప్రజలకు వింత వింత రోగాలు సోకేందుకు కారకులు అవుతున్నారనే అపకీర్తిని మూటగట్టు కుంటున్నారు. ఇటువంటి వాటిపై ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించి వారపు సంత మార్చిన చోటుకే చేపలు, మాంసం దుకాణాలు తరలించడంతో పాటు గ్రామం నడిబొడ్డున ఉన్న మద్యం దుకాణాలను గ్రామ శివార్లల ఇరువైపులా ఏర్పాటు చేయాలని గ్రామస్తులతో పాటు ఈ ప్రాంతీయులు కోరుతున్నారు



### విద్యుత్ షాక్ తో పాడి ఆవులు మృతి

తొవ్వ, నర్సింహులపేట, ఏప్రిల్. 16

మంగళవారం మధ్య రాత్రి అకాల వర్షం, గాలి దుమారానికి నర్సింహులపేట మండలం జయపురం గ్రామానికి చెందిన వీరబోయిన మల్లయ్య యాదవ కు చెందిన రెండు పాడి ఆవులు పశువుల కొట్టం లో రోజువలె కట్టివేయగా అర్ధరాత్రి వీచిన పెను గాలికి కొట్టం పై రేకుల కప్పు కూలి తమ ఇంట్లో నుండి కొట్టం లో వెలుతురు కొరకు అమర్చిన విధ్యుత్ వైరు పై పడడం తో విద్యుత్ తీగ తెగిపోవడం తో క్రింద కూలిన రేకులకు విధ్యుత్ ప్రసారం జరిగి రెండు పాడి ఆవులు మృతి చెందాయని మృతి చెందిన ఆవుల విలువ మొత్తం సుమారు ఎనభై వేలు ఉంటుందని రైతు మల్లయ్య ఆవేదన వ్యకం చేశాడు. సమాచారం అందుకున్న వెటర్నరీ వైద్యురాలు డా.సౌమ్య పంచునామా నిర్వహించడం జరిగింది. పాడి ఆవులు రెండు మరణించిన మల్లయ్య ను ప్రభుత్వం ఆదుకోవాలని మల్లయ్య తన ఆవేదన వ్యక్తం చేశాడు.





# నష్టపోయిన నీర్నెంల గ్రామ రైతులను ఆదుకోవాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

యాదాద్రి ,భువనగిరి ,రామన్నపేట , ఏప్రిల్ 16:

నీర్నెంల గ్రామంలో వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను పంటలను వెంటనే ఆదుకోవాలని,జిల్లా అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం- సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం వడగండ్ల వర్షంతో ధ్వంసమైన వరి పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి కోతకొచ్చిన వరి పంట నిన్న నీర్నెంల గ్రామంలో ఏకదాటిగా కురిసిన వడగాండ్ల వానకు సుమారుగా 250 ఎకరాల వరిపంట నష్టం జరగగా పెట్టిన అప్పు చేసి పెట్టుబడులకు పెట్టి ఇప్పుడు దిక్కు తోచని స్థితిలో ఉన్నారన్నారు. వెంటనే జిల్లా అధికార యంత్రాంగం నీర్నెంల గ్రామంలో పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు 30వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి, మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్,జిల్లా కమిటి సభ్యులు బలగూరి అంజయ్య,మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్తదితర నాయకులు పాల్గొనగా పంట నష్టపోయిన రైతులు బండ జగన్మోహన్ రెడ్డి,కడారి వెంకన్న, బోయిని రామచంద్రం, మునుగోటి అంతయ్య, కొత్త రామచంద్రం, బోయిని మాధవి, ఆవుల అశోక్, ఆవుల అంజయ్య, కొత్త ఉపేందర్, ఆవుల మల్లేష్, చల్లమళ్ళ యాదయ్య, ముత్యాల నర్సింహ, ఆవుల లక్ష్మినారాయణ, కొత్త గణేష్, కొత్త సత్తయ్య, ఆవుల యాదయ్య, ఆవుల మురళి, సర్వి ఎల్లయ్య, సర్వి వెంకటయ్య తదితర రైతుల వరి పంట నష్టపోయింది అని తెలిపారు.



# మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే

## కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారి సహకారం మరువలేనిది

తొవ్వ తోరురు ,ఏప్రిల్ 19:



తొర్రూరు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారి సహకారంతో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ బుధవారం స్థానిక శాసన సభ్యురాలు యశస్వినీ రెడ్డి ప్రారంభోత్సవం ఘనంగా చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్లాంట్‌ను ప్రారంభించి, విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందించడంలో కీలక పాత్ర వహించారు..అనంతరం వారు పాఠశాలలో ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహిళల విద్యా హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తిత్వాన్ని గల సావిత్రి భాయికి ఈ నివాళి ఓ స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని, తాగునీటి లోపం లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఒక గొప్ప ముందడుగు. పరిశుభ్రమైన నీటి వినియోగం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉండగలుగుతారు. పాఠశాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఈ విధమైన సహకారం అందిస్తున్న కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ విధమైన సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించేలా కృషి చేస్తాం..నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి మంచి నీరు, శుభ్రమైన వాతావరణం ఎంత ముఖ్యమో అందరికీ తెలిసిందే. ఈ ప్లాంట్ ద్వారా విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ కలుగుతుంది. పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు మనందరం సహకరించాలి. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే గారి సేవలను స్మరించుకోవడం ఎంతో గర్వకారణం. ఆమె చూపిన మార్గం యువతకు దిక్సూచి అవుతుంది..ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామపార్టీ నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు ,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### నేడే ఎస్టీ వర్గీకరణకై తుడుం దెబ్బ బహిరంగ సభ



తోవ్వ,బయ్యారం,ఏప్రిల్ 16:

తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఇల్లందులో గురువారం జరిగే ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభకు ఆదివాసీ బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ పిలుపునిచ్చారు.బుధవారం సభకు సంబందిత వివరాలు గురించి తుడుందెబ్బ మండల అధ్యక్షులు అలెం కృష్ణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే 30తెగలకు న్యాయం జరుగాలంటే ఎస్టీ తెగల వర్గీకరణ జరిగితేనే ఆదివాసీలు విద్యా,ఉద్యోగ, రాజకీయ పరంగా అభివృద్ధి సాదిస్తారని తెలిపారు. ఈ బహిరంగ సభకు ఆదివాసి ముఖ్య నాయకులు రాష్ట్ర మంత్రి సీతక్క,కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ,పోదెం వీరయ్య,గుమ్మడి నరసయ్య, మందకృష్ణ మాదిగ ఇతర ఆదివాసి ముఖ్య నాయకత్వం పాల్గొంటుందని తెలిపారు.బయ్యారం మండలంలో అన్ని గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఎస్టీ వర్గీకరణ కోసం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఆదివాసి ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, ఉద్యోగులు, విద్యార్థులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆదివాసిల పోరాట సమితి తుడుం దెబ్బ విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్,జీల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం, మండల ఉపాధ్యక్షులు బొల్లి మన్సూర్,జిల్లా ప్రచార కార్యదర్శి వజ్జా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కేంద్రంలో వెల్ నెస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి .

## మున్సిపల్ ఎంప్లాయిస్ జే ఏ సీ కమిటీ నాయకులు సింగు రమేష్,

తొవ్వ ,మహబూబాబాద్ఏ,ప్రిల్ 16:

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వెల్ నెస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కు సోమవారం తెలంగాణ స్టేట్ కంట్రీబుటరి పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కే మోబిన్ అహ్మద్, మున్సిపల్ ఎంప్లాయిస్ జేఏసీ కమిటీ నాయకులు సింగు రమేష్, ఉపాధ్యాయ సంఘం నాయకులు రఫిక్, మున్సిపల్ ఎంప్లాయిస్ ప్రతినిధి భారత రమేష్ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వినతి పత్రంలోని విషయాలు తెలియజేస్తూ ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, పాత్రికేయుల సౌకర్యార్థం వెల్నెస్ సెంటర్ జిల్లాకు అవసరం ఉన్నదని . ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇలాంటి కేంద్రం లేనందున, వైద్యం చేయించుకోవడానికి, హనుమకొండ కు వెళ్లవలసి వస్తున్నందున, ఈ కారణంగా తీవ్ర వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తున్నదని, ఎక్కువ శాతం ఎవరు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకొనలేక ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించడం వలన ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని , జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్ ను ఏర్పాటు కోసం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రివర్యులకు , సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు తెలియపరచి, ప్రభుత్వ ఉద్యోగుల మరియు రిటైర్డ్, పాత్రికేయుల కుటుంబాల ఆరోగ్యాలను కాపాడుడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు అందించిన వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ వెంటనే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వెల్నెస్ కేంద్రాన్ని ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించి, ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు






Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322. gmail.Thovvanews@gmail.com
Head office:THOVVA NEWS. #5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI.
FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు
సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.

తొవ్వ
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి
గురువారం 17 ఏప్రిల్ 2025 పేజీలు 2

## సొరంగంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

**హైదరాబాద్,ఏప్రిల్16:** ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న వారి కోసం 55 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. చివరి 50 మీటర్ల ప్రాంతం వరకు 800 టన్నుల ఇనుము, 1200 క్యూబిక్ మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలను తొలగించారు. మిగిలిన ప్రాంతం చాలా ప్రమాదకరంగా ఉందని, మిగిలిన వ్యర్థాలను తొలగిస్తే ప్రతికూల పరిణామాలు ఎదుర్కోవాల్సి రావొచ్చని జీఎస్ఐ హెచ్చరించింది. సహాయక చర్యలు కొనసాగిస్తే సహాయక చర్యల్లో పాల్గొనే వారికి ప్రమాదం ఎదురుకావచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. వీటన్నింటి నేపథ్యంలో అవసరమైన అనుమతులు తీసుకొని సహాయక చర్యలు చేపట్టాలని కమిటీకి ప్రభుత్వం సూచించింది.



# మూగ రోదన

- పశుగ్రాసం దొరకక అల్లాడుతున్న మూగజీవాలు
- వరిసాగు తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు
- పొరుగు ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్న రైతులు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 16: వేసవి వచ్చిదంటే పశువులకు మేత కష్టాలు తప్పడంలేదు. వేసవికాలంలో మేత, నీరు దొరక్క మూగ జీవాలు అల్లాడుతున్నాయి. పశుగ్రాసం కరువు అవడంతో రైతులు పొరుగు ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. మేత కంటే దాని రవాణే వారికి తడిసి మోపెడవుతోంది. లారీ గడ్డి 25వేల రూపాయల నుంచి 30 వేల రూపాయల వరకు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వివిధ గ్రామాల్లో రైతులకు పశు పోషణ పెను భారంగా మారింది.**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 16:** వేసవి వచ్చిదంటే పశువులకు మేత కష్టాలు తప్పడంలేదు. వేసవికాలంలో మేత, నీరు దొరక్క మూగ జీవాలు అల్లాడుతున్నాయి. పశుగ్రాసం కరువు అవడంతో రైతులు పొరుగు ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. మేత కంటే దాని రవాణే వారికి తడిసి మోపెడవుతోంది. లారీ గడ్డి 25వేల రూపాయల నుంచి 30 వేల రూపాయల వరకు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వివిధ గ్రామాల్లో రైతులకు పశు పోషణ పెను భారంగా మారింది. జిల్లాలో వరి పంట అతి తక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తుంటారు. జిల్లాలో దహెగాం, సిర్పూర్(టి), తిర్యాణి, రెబ్బెన, కౌటాల, బెజ్జూరు, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ మండలాల్లో మాత్రమే వరి సాగు చేస్తుంటారు. వాంకిడి, కెరమెరి, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల్లో నీటి లభ్యత లేని కారణంగా అక్కడి రైతులు ఆరుతడి పంటలైన పత్తి, సోయా పంటలనే పండిస్తుంటారు. దీంతో ప్రస్తుతం గ్రామాల్లో గ్రాసం కోసం రైతులు ఇబ్బందులు పడుతూ ఈ వేసవిలో పశువులకు గ్రాసం ఎలా సమకూర్చాలో అర్థంకాక ఆందోళన చెందుతున్నారు.

**జిల్లాలో పశు సంపద..**

కుమరం భీం జిల్లాలో 10,17,833 పశువులు ఉండగా ఆవులు 2,78,674, బర్రెలు 51,354, గొర్రెలు 83,813, మేకలు 1,84,726 ఉన్నట్లు పశువైద్యాధికారులు చెబుతున్నారు. వీటన్నింటికి సరిపడా గ్రాసం లేక ఎక్కడి నుంచి తెచ్చుకోవాలో తెలియక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో అనుకున్నంత స్థాయిలో వరి సాగు చేయకపోవడంతో పక్క జిల్లాలైన మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్ తదితర ప్రాంతాల నుంచి రైతులు వరి గడ్డిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం గడ్డి కొరత ఏర్పడి డిమాండ్ బాగా పెరిగింది. వరి గడ్డి కట్టకు రూ.120నుంచి రూ.130 ధర ఉండగా, లారి గడ్డి రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు పెట్టి కొనాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి పశు వైద్య కేంద్రాల ద్వారా గ్రాసం సరఫరా చేస్తే తమకు కొంతైనా ఊరట లభిస్తుందని జిల్లాలోని రైతులు విన్నవించుకుంటున్నారు.

**ప్లాస్టిక్ కవర్లను తింటూ.. మురుగునీరు తాగుతూ..**

జిల్లా అంతటా పశుగ్రాసం కొరత తీవ్ర రూపం దాల్చింది. పశు గ్రాసం కోసం రైతులు చాలా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోంది. పశుగ్రాసం దొరకక పశువులు విలవిలలాడుతున్నాయి. ఓ వైపు తాగునీరు, మరో వైపు పశుగ్రాసం లభించక పశువులు బక్కచిక్కి పోతున్నాయి. దీంతో రైతులకు పశు పోషణ భారం కావడంతో కబేళాలకు అమ్మేస్తున్నారు. ఇక ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణ ప్రాంతంలో పశువుల తీరు దయనీయంగా మారింది. గ్రాసం దొరకక చెత్త కుప్పలపై ఉన్న కాగితాలను, ప్లాస్టిక్ కవర్లను తింటూ మురికి కాలువల్లో నీటిని తాగుతూ రోగాల బారిన పడుతున్నాయి. ఇప్పటి వరకు పశుగ్రాసం కొరతను తీర్చేందుకు పశు సంవర్ధక శాఖ అధికారులు నీటి వసతి ఉన్న ప్రాంతాలను గుర్తించి పశుగ్రాసం పెంచే విధంగా రైతుల్లో అవగాహన కల్పించడం లేదంటున్నారు. పశు సంవర్ధక శాఖాధికారులు పట్టించుకోక పోవడంతో పశుగ్రాసాన్ని పెంచేందుకు ఆసక్తి చూపడం లేదు.

**కబేళాలకు తరలుతున్న పశువులు..**

పశుపోషణ భారంగా మారడంతో రైతులు వాటిని కబేళాలకు తరలిస్తున్నారు. రైతులు అల్లారుముద్దుగా పెంచుకున్న తమ పశువుల ఆకలి కేకలను వినలేక దయనీయ దుస్థితిని చూడలేక దాళారులకు అమ్ముకుంటున్నారు. పాడి పశువులు కళ్ల ముందే కబేళాలకు తరలి పోతున్న తీరును చూస్తూ రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. స్థానిక దళారులు పొరుగు రాష్ట్టమైన మహారాష్ట్రకు చెందిన దళారులు పలు గ్రామాల్లో పశువులను కొనుగోలు చేస్తూ రాత్రికి రాత్రే కబేళాలకు చేరవేస్తున్నారు.



## వ్యవసాయరంగంలో
# ఎఐ వినియోగం

**చీడపీడులు,ప్రకృతి వైపరీత్యాల్లో రైతులకు హెచ్చరిక**

**అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్,ఏప్రిల్16:** వ్యవసాయ రంగంలో ఎఐ వినియోగం చాలా అవసరమని, ఈ దిఘా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు , డైరెక్టర్ గోపి తదితరులతో సచివాలయంలో మంత్రి సమీక్షించారు. ఈ సంవత్సరం చేపట్టబోయే వివిధ పథకాలలో సాంకేతికత వినియోగించే దిశగా వివిధ సాంకేతిక కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ పంటలలో చీడపీడలను ముందుగానే గుర్తించి, రైతులను ముందుగానే అలర్ట్ ఇవ్వడం, ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు జరిగే పంటనష్టంపై త్వరితగతిన అంచనావేయడం, పంటల కొనుగోళ్లకు సంబంధించి ముందుగానే దిగుబడులు అంచనా వేయడం అదేవిధంగా నమోదైన సాగువిస్తీర్ణాలను ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా సరిపోల్చడం, ఇలా ప్రతీ అంశములోను ఏ.ఐ ని వాడుకొనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని, ఆ దిశగా సాంకేతికతను జోడించి రైతులకు మేలు చేసే సాంకేతిక కంపెనీలతో తమ ప్రభుత్వం కలిసి పనిచేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఉపగ్రహ ఛాయాచిత్రాల డాటాను వివిధ అవసరాలకు వాడుకొనే విధంగా వ్యవసాయ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయాలను కూడా భాగస్వాములను చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన ఇక్రిశాట్ మరియు అగ్రివాస్ కంపెనీ ప్రతినిధులు వివిధ రాష్ట్రాలలో సాంకేతికతను వినియోగించి వారు అమలు చేస్తున్న పథకాలను తెలియజేశారు. ముఖ్యంగా చీడ పీడ లను ముందే గుర్తించి ।శస ÷ఔశసగ ÷ూష।ప ద్వారా రైతులను అప్రమత్తం చేయడం, దిగుబడుల అంచనా, సర్వేనెంబర్ వారీగా సాగైన విస్తీర్ణం, మున్నగునవి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ??వ్యవసాయకార్యదర్శి గారు మాట్లాడుతూ, ఆయా కంపెనీలు సాంకేతిక సామార్థం, అమలు తీరు మరియు అవసరమయ్యే నిధులు, రైతులకు కలిగే ప్రయోజనం గురించి ।షశ ÷ఔసి।–ష స।÷ఎసష సమర్పించాల్సిందిగా ఆదేశించారు. గౌరవ వ్యవసాయశాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ అన్నింటిని పరిశీలించి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆమోదం మేరకు సదరు కంపెనీలతో కల్సి పనిచేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.

# బీసీ సంక్షేమ కాలేజీ హాస్టల్లో పెండింగ్ లో ఉన్న అద్దె బిల్లుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**బీసీ సంక్షేమ హాస్టల్ లో గత మూడు సంవత్సరాలగా పేరుకు పోయిన అద్దె బిల్లులను వెంటనే విడుదల చేయాలి**
**బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**

**కరీంనగర్ ఏప్రిల్ 16 :** గత రెండున్నర మూడు సంవత్సరాలుగా బీసీ కాలేజీ హాస్టల్ లో అద్దె భవనాలు పేరుకపోయి బిల్లులు రాక అద్దె భవన యజమానుల నుండి బీసీ సంక్షేమ హాస్టళ్లను ఖాళీ చేయాలని బిల్లులు చెల్లించని పక్షంలో వేరే భవనాలను చూసుకోవాలని హాస్టల్‌లపైభవన యజమానులు ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పేరుకుపోయిన అద్దె బిల్లుల బకాయిలను విడుదల చేయాలని బీసీ సంఘం పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవైపు ఎగ్జామ్స్ నడుస్తున్న తరుణంలో మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి అద్దె కిరాయిలు రాక భవన యజమానులు ఖాళీ చేసే విధంగా సంక్షేమ హాస్టల్ లపై ఒత్తిడి ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న సొంత హాస్టల్ భవనాలను నిర్మించాలని ప్రభుత్వ స్థలంలో కాలేజీ హాస్టల్ భవనాలను కొత్త వాటిని నిర్మించినట్టయితే ప్రభుత్వానికి ఈ బిల్లులు ఎంతగానో తగ్గినట్టు అవుతుంది. నెలకు లక్షలాది



రూపాయలు అద్దె భవనాలకు చెల్లించడం వల్ల ఆ డబ్బు సొంత భవనాలకు ఉపయోగించినట్టయితే మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకుంటున్నటువంటి హాస్టళ్లకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడానికి వీలుంటుంది అన్నారు. వెంటనే ప్రభుత్వం అద్దె భవనాలకు బదులుగా బీసీ సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని లేనియెడల , ఎమ్మెల్యేలకార్యాలయాలు,కలెక్టర్‌కార్యాలయాలు ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొనీ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ బీసీ సంఘం నాయకులు నార్ల శ్రీకాంత్, అశ్విత్ గౌడ్,సూర్య ,కొలనూర్ భార్గవ్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**-తూకం యంత్రాలు తేమయంత్రాల పనితీరు పరిశీలన**

**జమ్మికుంట, ఏప్రిల్16** హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో, తుమ్మనపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. తూకం యంత్రాలు, తేమ యంత్రాలు పనితీరును పరిశీలించారు. కల్లాల వద్ద సన్నాలు, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు. సేకరించిన వివరాలను, మిల్లింగ్ కు పంపే ధాన్యం వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. నిర్దిష్ట తేమ శాతానికి రాగానే ధాన్యం కొనుగోలు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కట్టింగు, కోతలు లేకుండా



కొనుగోళ్లు జరపాలని అన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాల ఆదేశించారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం డబ్బులు వచ్చేలా ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు.కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలకు వచ్చే మహిళలకు, ఉపాధి హామీ కూలీలకు 'ఆరోగ్య మహిళ' ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మెడికల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, తహసీల్దార్ కనకయ్య, ఎంపిడిఓ సునీత, ఏడిఏ సునీత, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈఓ సౌమ్య, ధాన్యం కొనుగోలు సెంటర్ల ఇన్చార్జులు రమేష్, వివేక్ ఉన్నారు..

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్-కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ**

**కోనరావుపేట: ఏప్రిల్.16**



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. కోణారావుపేట మండల కేంద్రంలో అర్హులైన 23 మంది లబ్ధిదారులకు 23 లక్షల కల్యాణ లక్ష్మి, చెక్కులను,ముఖ్యమంత్రి సహయ నిధి చెక్కులను పంపిణీ చెసి ఇందిరా మహిళా శక్తి కింద ఐకేపీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు.నిమ్మపల్లి గ్రామంలోని శ్రీ బీరప్ప స్వామి మహొత్సవంలో ప్రభుత్వ విప్ పాల్గొని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు.రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగులు కేంద్రాలను వారికి కేటాయించారని వెల్లడించారు.. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు.రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు.కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు.**సన్న బియ్యం పై బీజేపీ రాజకీయం చేస్తుంది.**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పై బిజెపి వారు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.. కొందరు ఫ్లెక్సీలు కట్టి మేం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని, బిజెప వారు పంపిణీ చేస్తే మీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యాన్ని ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని. బిజెపి ప్రభుత్వం ఇలాంటి పథకాలను తమ రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.

# ఆర్మీ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ఉద్యోగాలు సాధించి దేశ భద్రత, ప్రజా రక్షణలో భాగస్వాములు కావాలి**

**: గోదావరిఖని ఏసీపీ రమేష్**

**పెద్దపల్లి, ఏప్రిల్ 16 ::**అగ్ని వీర్ రిక్రూట్ మెంట్ టెస్టులో ఉత్తీర్ణతను సాధించేందుకు అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ సూచించారు. గోదావరిఖని సిఈఆర్ క్లబ్ లో అగ్ని వీర్ ఆర్మీ రిక్యూమెంట్ ఫిజికల్, రాత పరీక్షకు సన్నదం అయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ లో భాగంగా బుధవారం స్టడీ మెటీరియల్ ను ఏసీపీ రమేష్, ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి గార్ల చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ....అగ్నివీర్ ద్వారా ఇండియన్ ఆర్మీ వింగ్‌లోకి రిక్రూట్‌మెంట్ కోసం జిల్లాలో అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు రాత పరీక్ష, దేహదారుద్య శిక్షణను అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్టేడియంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ల పర్యవేక్షణలో రన్నింగ్, మెడికల్, ఇతర ఫిజికల్ టెస్టులు అర్హత సాధించడానికి అన్ని రకాల శిక్షణ ఇస్తామని. దీన్ని సద్వినియోగం చేసుకోని ఉద్యోగ సాధనకై పట్టుదలతో నిరంతర శ్రమతో కష్టపడి అందరు ఉద్యోగాలు సాధించి దేశ భద్రత, ప్రజా రక్షణలో భాగస్వాములు కావాలని, తమ పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలని, ఉద్యోగాలు సాదించాలనే తల్లిదండ్రుల కోరికను నెరవేర్చాలని సూచించారు.ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, ఇంచార్జి మహిపాల్‌రెడ్డి, టీచింగ్ ఫాకల్టీ పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గంలో చెక్కుల పంపిణీ

**నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**

**జమ్మికుంట, ఏప్రిల్16:** హుజురాబాద్ నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు 17ఏప్రిల్ ఉదయం 9గంటలకు హుజురాబాద్ కాంగ్రెస్ కార్యాలయంలో పంపిణీ చేయనున్నట్లు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు సకాలంలో వచ్చి తీసుకొని వెళ్లాలని లబ్ధిదారులకు సూచించారు..



# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్



**కోనరావుపేట: ఏప్రిల్.16 :**

మండలంలో %ాజు౯ా–ణ=ణూ% పర్యవేక్షణ లో ఉషోదయ మండల సమాఖ్యఆధ్వర్యంలో మహిళా గ్రామ సమాఖ్య ల ద్వారా నిర్వహించ బడుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ రోజు గౌరవ %మీూ% ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ గారుకొనరావుపేట సెంటర్‌ను ప్రారంభించడం జరిగింది.అలాగే మామిడిపల్లి,నాగారం,కొండాపూర్, బావుసాయి పేట, గోవిందరావు పేట,వట్టిమల్ల, గొల్లపల్లి,బుక్యా రెడ్డి తండా, మరిమడ్ల,అజ్మీర్ తండా,జై సేవాలాల్ ఉరుతండా, నిమ్మపల్లి గ్రామంలో గౌరవ %ూవీజ% చైర్మన్ ఎల్లయ్యగారు,గౌరవ వైస్ చైర్మన్ ప్రభాకర్ గారు, మరియు గౌరవ డైరెక్టర్ లు ప్రారంభించడము జరిగింది.మర్ధనపేట,మల్కాపేట గ్రామాలలో గౌరవ తహసీల్దార్ ప్రారంభించడము జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, మహిళ సంఘ సభ్యులు, పాల్గొన్నారు.